## ప్రలోభాలకు గురిచేస్తే ఫిర్యాదు చేయండి

- ఆర్డీఓ చెన్నయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, అక్టోబర్ 26: ఎవరైనా అభ్యర్థులు ప్రచార సమయంలో ప్రలోభాలకు గురిచేస్తే 08689295001 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జతపరుచాల్సిన డాక్యుమెంట్ల వివరాలను తెలిపారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 23 అంశాలతో కూడిన నిబంధన పత్రాలను రాజకీయ పక్షాలకు అందించారు. శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, దాని ద్వారా కూడా ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల తాసీల్దార్లు, రాజకీయ పక్షాల నాయకులు తిరునగరు భార్గవ్, నల్లమోతు సిద్ధార్థ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, ఉదయ్‌భాస్కర్, సైదిరెడ్డి, సలీం పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొట్టిన కారు - వ్యక్తి మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 26 : కారు స్కూటీని ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. వన్‌టౌన్ సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన యడవెల్లి బాదుల్లా(36) మిర్యాలగూడలో నివాసం ఉంటూ గ్లోబల్ సెక్యూరిటీ సర్వీసెస్ పేరుతో సంస్థను నిర్వహిస్తున్నారు. గురువారం తెల్లవారుజామున అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై తన స్కూటీ మీద గూడూరు వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో నర్సాపూరావుపేటకు చెందిన కారు వేగంగా వచ్చి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాదుల్లా అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాదుల్లాకు భార్య కమలాబాయి, ఇద్దరు సంతానం ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అడ్డగూడూరు, అక్టోబర్ 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంతో పాటు కోటమర్తి, ధర్మారం, చౌళ్లరామారం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని తాలు, తేమ లేకుండా తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రవీందర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు యాదయ్య, ప్రసాద్, నిర్వాహకులు వీరలక్ష్మి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★I, GUNTURU BHASKER, S/o. Pandurangaiah, R/o. H.No. 27-62, Main Bazar, Miryalaguda, Nalgonda, Pin-508 207, T.S. have Changed My Name from GUNTURU BHASKER to GUNTURU BHASKAR and henceforth he shall be Called as GUNTURU BHASKAR for all purposes. NT-317995

★I, GUNTURU VISHNUPRIYA, D/o. Gunturu Bhasker, R/o. H.No. 27-62, Main Bazar, Miryalaguda, Nalgonda, Pin-508 207, T.S. have Changed My Name from GUNTURU VISHNUPRIYA to GUNTURU VISHNU PRIYA and henceforth he shall be Called as GUNTURU VISHNU PRIYA for all purposes. NT-317995

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338. NT-320528

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# అభివృద్ధి.. సంక్షేమానికి బీఆర్‌ఎస్ అధిక ప్రాధాన్యం

- పదేండ్లలో ఎంతో ప్రగతి సాధించాం
- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


జాలుబావితండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 26: కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందని బీఆర్‌ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, జాలుబాయితండా, రాయినిపాలెం, ముల్కలకాల్వ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతి యాత్ర నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భాస్కర్‌రావుకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పదేండ్లలో ఎంతో ప్రగతి సాధించామన్నారు. ఏండ్ల తరబడి ఉన్న పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపినట్లు చెప్పారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరినట్లు తెలిపారు. ఆలగడప గ్రామంలో ఇప్పటివరకు అభివృద్ధి, సంక్షేమం కోసం రూ.48.10 కోట్లు, జాలుబాయితండాలో రూ.8.13 కోట్లు, రాయినిపాలెంలో రూ.22.16 కోట్లు, ముల్కలకాల్వ గ్రామ పరిధిలో రూ.16.75 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ మానిఫెస్టోలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహనుమంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, నాయకులు మట్టపల్లి సైదులుయాదవ్, ప్రసాద్, చలికంటి యాదగిరి, మట్టపల్లి నాగలక్ష్మి, వీరవేణి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### కనకదుర్గ ఆలయంలో పూజలు

మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌లో గల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీనవరాత్రుల ఉత్సవాలను కనులపండువగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, నాయకులు కర్నె గోవిందరెడ్డి, మన్నెం లింగారెడ్డి, బల్గెం ఆయోధ్య, గౌంగిడి సైదిరెడ్డి, అశోక్, రేపాల రమేశ్, ఎండీ.ఖాదర్, వహీద్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి

- బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ


నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ మాడ్గులపల్లి మండల కార్యకర్తలు

మిర్యాలగూడ, అక్టోబర్ 26: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పేదల సమగ్రాభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, నాయకులు భిక్షంగౌడ్, మేడి సుందర్, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో 'డయల్ యువర్ డీఎం'

మిర్యాలగూడటౌన్, అక్టోబర్ 26: స్థానిక ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం బొల్లెద్దుపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రజలు 9959226308 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు సమస్యలను తెలుపాలని ఆయన కోరారు.

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 26 : రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని దంతూరులో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశంయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, ఆత్మబంధు డివిజన్ కన్వీనర్ కందాడి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ దోటి కుమార్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, లక్ష్మణ్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోదాసు సత్తయ్య పాల్గొన్నారు.

# ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

- డీపీఎం రామలింగయ్య


పాములపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మాడ్గులపల్లి, అక్టోబర్ 26: రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని డీపీఎం రామలింగయ్య అన్నారు. మండలంలోని ఆగామోత్కూర్, చిరుమర్తి, పాములపాడు, గుర్రప్పగూడెం గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినట్లయితే మద్దతు ధర పొందవచ్చన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టి 17శాతం తేమ ఉండేలా, తాలు లేకుండా తీసుకురావాలని సూచించారు. రైతులు లారీలకు డబ్బులివ్వొద్దని, ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నిజాముద్దీన్, ఏఓ సైదానాయక్, ఏఈఓ లావణ్య, వీబీకే రేణుక, సోని, సర్పంచులు అఫ్జల్, యాతం లక్ష్మి, కర్ర వనమ్మ, ఎంపీటీసీ కళింగరెడ్డి పాల్గొన్నారు.